TIMES OF VARTHA (12-06-2025)MADKMADK_nelgiri main pages (13-02).qxd 6/12/2025 6:46 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 13 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 319 పేజీలు 08 వెల : 6/-




## కీలక డాక్యుమెంట్లు బయటపెడతా

**రోజుల్లో అన్ని వివరాలు వెల్లడిస్తానని స్పష్టీకరణ**

**మంత్రుల శాఖల కేటాయింపుపై చర్చకు ఢిల్లీకి రాలేదు**

**నేను అధికారంలో ఉన్నంత వరకు కెసిఆర్ కుటుంబానికి**

**కాంగ్రెస్‌లోకి నో ఎంట్రీ.. కవిత కొత్త పార్టీ పెట్టుకుంటుందేమో..**

**కాంగ్రెస్‌లో ఎందుకుచేరుతుంది?**

**కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి విఫలమయ్యారు**

**ఢిల్లీలో విలేకరులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిట్‌చాట్**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :


మంత్రుల శాఖల కేటాయింపు గురించి తాను ఢిల్లీకి రాలేదని, ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో అధిష్ఠానంతో దాని గురించి ఎ లాంటి చర్చ జరగలేదని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజుల్లో మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వాస్తవాలను ప్రజల ముందుంచుతానని సిఎం తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలక డాక్యుమెంట్లు బయటపెడతానని ఆయన సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణనపై తాము పాటించిన విధానాన్ని కర్ణాటకకు తెలియజేయడానికి తాను ఢిల్లీకి వచ్చినట్టు వివరించారు. తనతో పాటు కర్ణాటక సిఎం, ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, కెసి వేణుగోపాల్, రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యామని ఆయన పేర్కొన్నారు. కులగణనలో కులజనాభా లెక్కింపు ఒక అంశం మాత్రమేనని, వాస్తవానికి కులగణన అ న్నది సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ సర్వే అ ని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల్లో తాము చే సిన కులగణన ప్రకార మే 42శాతంబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కాంగ్రెస్ అవకాశం ఇస్తుంద ని సిఎం చెప్పారు. తన దగ్గర ఉన్న

మిగతా 8లో..

## కాంగ్రెస్ నాయకుల పనితీరుపై

# అధిష్టానం షార్ట్ సర్వే..

- పీపుల్స్ పల్స్, హాజీ మహేష్, అగ్ని న్యూస్ సంస్థలతో షార్ట్ సర్వేలో అధిష్టానం వద్ద నివేదికలు
- గ్రేడ్ల ఆధారంగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపు
- వివేకు క్రీడా కార్మిక న్యాయశాఖ
- అడ్లూరి లక్ష్మణ్ కు హరిజన గిరిజన సంక్షేమ శాఖ
- వాకిటి శ్రీహరికి వాణిజ్యం, పశుసంవర్ధక శాఖ
- కొందరి మంత్రుల శాఖలలో మార్పులు చేర్పులు??
- ముఖ్యమంత్రి వద్దనే ప్రధాన బలమైన శాఖలు??
- రాజీనామాలకు సిద్ధం అంటున్న మరికొందరు?
- హై కమాండ్, ముఖ్యమంత్రి, ఆసంతృప్తులను నియంత్రించే ప్రయత్నాలు ఫలించేనా?



టైమ్స్ ఆఫ్ వార్త – ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

వాయిదాల మీద వాయిదా పడ్డ మంత్రివర్గ విస్తరణ అనంతరం ముగ్గురు మంత్రాలతో మంత్రివర్గ విస్తరణ చోటు చేసుకున్న విషయం తెలిసిందే.. వారికి కేటాయించాల్సిన శాఖలపై ముఖ్యమంత్రి, ఇతర ముఖ్య క్యాబినెట్ మంత్రులు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కే సి వేణుగోపాల్ లు కలిసి జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం ఇటీవల మంత్రివర్గ విస్తరణ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకు ఎట్టకేలకు శాఖలు కేటాయించారు. జి వివేక్ క్రీడ, కార్మిక, న్యాయ శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ, వాటి శ్రీహరికి వాణిజ్య పశుసంవర్ధక శాఖ లను అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన శాఖలైన హెూం మున్సిపల్ విద్య మొదలగు శాఖలను తన వద్దనే ఉంచుకున్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సంభవించి పరిణాల

మిగతా 7లో..

## కేసీఆర్ అంటే ఒక చరిత్ర

**విచారణ..హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడమే :**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. ఇరిగేషన్‌పై కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికీ ఉండదనీ, చివరకు ధర్మం, న్యాయమే గెలు స్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను సాధించి న, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతదని అభిప్రాయపడ్డారు. బుధవారం కేసీఆర్ కాళేశ్వరం న్యాయ కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టులను కూలగొట్టడానికి వచ్చారు తప్ప కట్టడానికి రాలేదన్నారు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం. రాజకీయ వేధింపులు, కక్ష



సాధింపులు తప్ప ఈయనకు ఏం చేతకావన్నారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదని తెలిపారు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుంచి తరిమిన వాడే కేసీఆర్ అని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టిం చుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.



## కాళేశ్వరానికి అన్ని అనుమతులు

**నీటి నిల్వ ఇంజినీర్లకే తెలుసు**

**బ్యారేజీల నిర్మాణం సాంకేతిక అంశం**

**హెల్త్ బాలే..వన్ టూ వన్ ఐతే ఓకే..**

**కాళేశ్వరం న్యాయ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**

**ఇన్ కెమెరాలో విచారణ.. భారీ బందోస్తు ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాళేశ్వరం నీటిపారుదల ప్రాజెక్టు బ్యారేజీల వైఫల్యంపై మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును న్యాయవిచారణ కమిషన్ విచారించింది. బుధవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12:50 నిమిషా ల వరకు ప్రశ్నలను సంధించింది. విచారణ కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్‌తోపాటు కార్యదర్శి మురళీధర్, కేసీఆర్ ముగ్గురే ఉన్నారు. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ఎవరికీ అనుమతించలేదు. తొలుత ఓపెన్ హాల్‌లో విచారణ చేయాలని కమిషన్ చైర్మెన్ భావించినా 'తన ఆరోగ్యం బాగాలేదనీ, జలుబుతో స్వల్ప అనారోగ్యానికి గురయ్యానని, వన్ టూ వన్ అయితే తాను స్పష్టంగా సమాధానాలు చెప్పగలనని' కేసీఆర్ చేసిన విజ్ఞప్తికి కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్ అనుమతించారు. దీంతో ముగ్గురు మాత్రమే ఓపెన్ హాల్‌లో ఉన్నారు. మీడియాతో పాటు ఇతరులను ఓపెన్ హాల్ నుంచి బయటకు పంపారు. సుమారు 50 నిమిషాల పాటు సాగిన విచారణలో కేసీఆర్‌ను పదుల సంఖ్యలో కమిషన్ ప్రశ్నలు వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు తొలి నుంచి చివరి దాకా జరిగిన ప్రక్రియపై సమాచారం రాబట్టినట్టు తెలిసింది. 115వ సాక్షిగా హాజరైన కేసీఆర్ నుంచి అఫిడవిట్ సైతం తీసుకున్నారు.

**క్యాబినెట్ అనుమతి ఉందా ? కేసీఆర్‌కు కమిషన్ సూటి ప్రశ్నలు**

విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈ క్రమంలో కాళేశ్వరం రీ ఇంజినీరింగ్ గురించి కేసీఆర్ కమిషన్‌కు వివరించారు. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే బ్యారేజీల నిర్మాణం జరిగిందని సమాధానమిచ్చారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారం నిర్మాణం జరిగిందనీ, అన్నీ అనుమతులు తీసుకున్నామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్నీ అంశాలతో కూడిన ముద్రించిన పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

మిగతా 7లో..

# అవినీతి అనకొండ కాళేశ్వరం ఇఇ

**కాళేశ్వరం ఈఈ నూనె శ్రీధర్ నివాసాల్లో ఎసిబి దాడులు**

**13చోట్ల ఏకకాలంలో దాడులు చేసిన ఏసిబి**

**భవనాలు, ప్లాట్లు, ఇల్లు, వ్యవసాయ భూమి, బంగారం గుర్తింపు**

**బహిరంగ మార్కెట్లో రూ. 200 కోట్లకు పైగా విలువ**

**పలు హెూటల్స్‌లో బినామిగా గుర్తింపు**

**అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచిన ఎసిబి అధికారులు**



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

అవినీతి నిరోధక శాఖ వలలో మరో భారీ అవినీతి తిమింగలం పట్టుబడింది. కాళేశ్వరం ఈఈగా పనిచేసి, ప్రస్తుతం చొప్పదండి శ్రీరాం సాగర్ ప్రాజెక్టు డివిజన్ 8లో ఈఈగా పనిచేస్తున్న నూనె శ్రీధర్ నివాసాల్లో అవినీతి నిరోదక శాఖ (ఎసిబి) బుధవారం ఉదయం పెద్ద ఎత్తున దాడులు నిర్వహించింది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న కేసులో ఎసిబి నూనె శ్రీధర్ నివాసంతో పాటు హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్, బెంగళూరు, చోప్పదండి తో పాటు 12 ప్రాంతాల్లో ఎసిబి అధికారులు తనిఖీ చేపట్టారు. కళ్లు చెదిరే విధంగా భారీగా ఆస్తులను గుర్తించింది. ప్లాట్లు, భవనాలు, ఇళ్లు,ఖరీదైన విల్లా, ఇళ్ల స్థలాలు, కార్లు, బంగారం, నగదు నిల్వలు, వ్యవసాయ భూములతో పాటు పలు హెూటల్స్‌లో బినామిగా శ్రీధర్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆస్తులకు సంబంధించి కీలక పత్రాలను ఏసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కరీంగనగర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయంతో పాటు శ్రీధర్‌కు సంబంధించిన బంధుమిత్రులు, కుమారుడు, సన్నిహితుల ఇళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. 3,500 కోట్ల పనులు చేయించడం, నీటి పారుదల శాఖలో కీలకమైన నియామకాల్లో ఆయన పాత్రపైన అభియోగాల నేపథ్యంలో దాడులు నిర్వహించినట్లు సమాచారం. శ్రీధర్ కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీ పనులను పర్యవేక్షించారు. అలాగే కాళేశ్వరంలో కీలకంగా ఉన్న గాయత్రి పంప్‌హౌస్ పనుల్లో శ్రీధర్ కీలకంగా వ్యవహరించారు. గత ప్రభుత్వం బాహుబలి మోటార్లుగా భావించిన గాయత్రి పంప్‌హౌస్‌లను చోప్పదండి నియోజకవర్గం రామడుగు మండలంలో నిర్మించింది. భారీగా ఆస్తుల గుర్తింపు : బుధవారం ఉదయం ఈఈ నూనె శ్రీధర్ నివాసంలో జరిగిన ఏసిబి దాడుల్లో అధికారులు భారీగా స్థిర, చర ఆస్తులను గుర్తించారు. ఈ మేరకు ఏసిబి ఆస్తుల వివరాలను వెల్లడించింది. నూనె శ్రీధర్‌కు తెల్లాపూర్‌లో ఒక విల్లా, షేక్ పేటలో ఒక ప్లాట్,

మిగతా 8లో..

TIMES OF VARTHA (12-06-2025)MADKMADK_nelgiri main pages (13-02).qxd 6/12/2025 6:46 AM Page 2

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025


## భూ సమస్యల పరిష్కారం కొరకు నేడు గౌరారం, సర్వపూర్ రెవెన్యూ సదస్సు..

**తహసీల్దార్ రేణుక చౌహాన్**



టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని గౌరారం,సర్వపూర్ గ్రామాలలో గురువారం రోజు రెవిన్యూ సదస్సులు నిర్వ హిస్తు న్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ రెండు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వ హిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూసమస్యలున్న రైతులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో,భూ సమస్యల వివరాలను పొందు పరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధి కారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు చేసుకోవాలని ఆమె సూచించారు.

## దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసిన కురుమ సంఘం సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మొహన్ రావు గారి ఆదేశల మేరకు బుధవారం రోజు గాంధారి మండలంలోని సీతాయి పల్లి గ్రామంలో గల బీరప్ప గుడి పునర్నిర్మాణ కోసం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారిని కలిసిన సితాయిపల్లి కురుమ సంఘం సభ్యులు, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ సింగసాని శ్రీనివాస్ సమక్షంలో కలవడం జరిగిందని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల బీరయ్య కోరే నర్సింలు మొగుళ్ల సాయిరాం రాసుపల్లి గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కలిసిన

**కామారెడ్డి జిల్లా జన సమితి నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త–కామారెడ్డి/గాంధారి

మంచిప్ప నుండి నిజామాబాద్ ఉమ్మడి జిల్లా మరియు మెదక్ జిల్లా రామాయంపేట వరకు సాగు, తాగు నీరు అందించే 22 ప్యాకేజ్ ప్రాజెక్టు నిధుల విషయమై సంబంధిత శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రితో చర్చించి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడాలని ఈ ప్రాజెక్టు అతి తొందరగా పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరడం జరిగింది. 22 ప్యాకేజీ ప్రాజెక్టు పూర్తి అయితే కామారెడ్డి నిజామాబాద్ మెదక్ జిల్లాలకు సాగు తాగు నీటి సమస్య తీరుతుంది అలాగే నామినేటెడ్ పోస్టులలో జిల్లా నాయకులకు సముచిత స్థానం కల్పించే విధంగా మాట్లాడాలని జిల్లా నాయకులకు నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీజెఏస్ పార్టీ నాయకులకు అవకాశం వచ్చే విధంగా చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జడల రజనీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు పూల్ సింగ్ రాథోడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు ముదిరాజ్, జిల్లా సీనియర్ నాయకులు ఆకుల సంజు, మధు, గిరి, చందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక



టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

నేడు గాంధారి మండల కేంద్రంతోపాటు గుర్జాల్ తండా,చేద్మల్ తాండ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉదయం 11:30 నిమిషాలకు గాంధారి మండల కేంద్రంలో పర్యటన, మధ్యాహ్నం 12:30 నిమిషాలకు గుర్జల్ తాండ హనుమాన్ మందిర్ భూమి పూజ, అనంతరం 1:30 నిమిషాలకు చేద్మల్ తండాలో గ్రామ పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త–ముదిగొండ



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఫార్మసీ ల్యాబ్ మరియు వాక్సిన్ రూమ్ లను రికార్డు లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లలో మండల వైద్యాధికారి అరుణదేవి సూపర్వైజర్ లత ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు ఫార్మసిస్ట్ సత్యవతి స్టాఫ్ నర్స్ నాగరాజకు మారిజి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే అల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును అదనపు కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే 'రెవెన్యూ' వ్యవస్థ

**రెవెన్యూ సదస్సుల తనిఖీ - దరఖాస్తుల స్వీకరణ**

**కొత్త రెవెన్యూ చట్టం భూభారతితో సమస్యలకు చెక్**

**రెవిన్యూ డివిజనల్ అధికారి గరిడే నరసింహారావు**

టైమ్స్ ఆఫ్ వార్త–ముదిగొండ



కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ఉద్దేశంతో ఆయా గ్రామాల్లో సదస్సులకు శ్రీకారం చుడుతున్నామని ఖమ్మం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి గరిడే నరసింహారావు అన్నారు ముదిగొండ మండలం మేడేపల్లి, పమ్మి గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీవో హాజరయ్యారు. స్థానిక తహసిల్దార్ సునీతా ఎలిజబెత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గ్రామస్తులను,రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుందనీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోందన్నారు. భూభారతి సదస్సులు – ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం చేసేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని అన్నారు. అనేక సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయనీ వివరించారు. అనంతరం రైతుల వద్దనుంచి దరఖాస్తులను స్వీకరించారు. భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే రెవిన్యూ వ్యవస్థను తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,నాయబ్ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రసన్న కుమార్,వహీదా సుల్తానా, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీంద్ర, అబ్బాస్,జాన్ పాషా, రమా దేవి,ఆపరేటర్ ప్రవీణ్ ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, రైతులు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## 'జూన్ 11 తెలంగాణకు బ్లాక్ డే'.. కేసీఆర్‌ను విచారణకు పిలవడం రాష్ట్రానికే తలవంపు

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణకు పిలిచిన ఈ రోజు జూన్ 11వ తేదీ తెలంగాణకు బ్లాక్ డేగా మిగిలిపోతుందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతి పిత, మహాఉద్యమ నేత కేసీఆర్ ను విచారణకు పిలవడం జీర్ణించుకోలేక పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను ప్రశ్నించడాన్ని చీకటి దినంగా భావిస్తున్నారని ఆయన బుధవారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. రెండు ఫిల్లర్ల కు పగుళ్ళు వస్తే ఏదో కొంపలు మునిగినట్లు మహానేతను విచారణకు పిలవడం తెలంగాణ కే తలవంపు అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అసలు కాంగ్రెస్ నేతలకు కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత తెలుసా అని ఆయన నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది మహా జలశక్తి పీఠం.. ఇది తెలంగాణ జాతికి విశ్వఖ్యాతి తెచ్చిన కీర్తి కిరీటం.. దేశానికే అన్నం పెట్టే అక్షయ పాత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు నీరందుతోంది కోట్లాది మందికి తాగు నీరందిస్తోంది.. కనీవిని ఎరుగనిరీతిలో పంటలు పండుతున్నాయి.. కాళేశ్వరం అంటే రెండు ఫిల్లర్ల పగుళ్ళు కాదు.. కాళేశ్వరం అంటే 3 బరాజ్ లు,15 రిజర్వాయర్లు,19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌసులు, 504 కిలో మీటర్ల పొడవు టన్నెల్, 1545 కిలోమీటర్ల పొడవునా కాలువల ద్వారా సాగునీటి సరఫరా.. 141టీఎంసీల సామర్థ్యం అని ఆయన వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ప్రపంచాన్నే అబ్బురపరిచిందన్నారు. కేసీఆర్ దక్షతకు శత్రువుల నుంచి కూడా అభినందనలు లభించాయన్నారు. చివరకు చంద్రబాబు సైతం కాళేశ్వరం అద్భుతమని మెచ్చుకున్నారని, కానీ ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి మాత్రం ప్రాజెక్టుపై కక్ష గట్టారని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ పనితీరు చూసి కాంగ్రెస్ కండ్లలో నిప్పులు పోసుకుంటున్నదన్నారు. కాళేశ్వరం కాలువల ద్వారా కేసీఆర్ సాగునీటిని పారిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం విషం పారిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ వరప్రదాయని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అవినీతి అంటగట్టి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చి తెలంగాణ స్ఫూర్తి ప్రదాతను అవమానించారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ తో పెట్టుకున్నోళ్ళు మట్టికొట్టుకు పోతారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించినా ప్రజలు సహనంగా ఉన్నారని, రేవంత్ రెడ్డి తిట్లు కూడా భరిస్తున్నారని అన్నారు. కానీ కేసీఆర్ ను విచారణకు పిలవడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు భరించలేక పోతున్నారని ఆయన చెప్పారు. ఇక రేవంత్ కథ ముగిసిందని, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు రేవంత్ రెడ్డిని తరిమికొట్టడం ఖాయమని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## పశు వధాశాల వల్ల రైతులకు ఇబ్బందులు...

**పశువదశాలను తొలగించాలి...**



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని 17, 18వ వార్డు పరిసరాల్లో ఉన్న పశువధాశాలను తొలగించాలని బుధవారం కాలనీవాసులు సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. వెంటనే పశువర్ధశాలను తొలగించాలని అన్నారు. పశువుల శాల నుండి వచ్చే వ్యర్థాలు పంట పొలాల్లోకి కాలుల ద్వారా రావడంతో దుర్గంధం వెదజల్లుతుందని అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వదశాల ముందే పశువుల కళేబరాలను నిల్వ చేయడంతో దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. జంతువుల కలేబరాలను తింటూ కుక్కలు ఆ ప్రాంతం గుండా వెళ్లే రైతులపై దాడులు చేస్తున్నాయని అన్నారు. ఈ దుర్గంధం వలన అనేకమంది రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమస్యలపై స్పందించి పశువదశాలను, జంతువుల, కళేబరాలను నిల్వ చేస్తున్న షెడ్డులను తొలగించాలని సబ్ కలెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ ని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్మిర్ సాయిలు, ఏం సురేష్, గణేష్, ఎల్. గణేష్, శంకర్, సాయిబాబా, నరేష్, సతీష్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా రాజు పటేల్..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గా ఎస్. రాజు పటేల్ ను నియమిస్తూ లీగల్ సెల్ చైర్మన్ పున్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. బోధన్ కు చెందిన రాజు పటేల్ తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించారు. పాల్గొన్నారు. వీర శైవ లింగాయత్ లను బి. సి జాబితాలో చేర్చడానికి జరిగిన ఉద్యమం లో రాజు పటేల్ ముందున్మరు. అయన బోధన్ కోర్టులో న్యాయ వాద వృత్తిలో కొనసాగుతున్నారు. 2008నుంచి 2013వరకు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లిడర్ గా సేవ లందించారు. కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి లీగల్ సెల్ కన్వీనర్ గా నియమించడం పట్ల రాజు పటేల్ ఆనందం వ్యక్తం చేశారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025
3

## 21, 22 తేదీల్లో జరిగే టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈనెల 21, 22 తేదీలలో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఎన్.ఆర్ భవన్ కోటగల్లీలో టీయుసీఐ రాష్ట్ర కమిటీగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభ, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన మహాసభలు జరుగుతున్నాయన్నారు. బీడీ, పరిశ్రమలో, యూనివర్సిటీ, కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్స్, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలి, ఆటో మోటార్, మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సింగరేణి తదితర 14 రంగాల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, 17 రాష్ట్రాల్లో నిర్మాణంతో టీయూసీఐ పనిచేస్తుందన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను మోడీప్రభుత్వం రద్దుచేసే కుట్రలను చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. అందులో భాగంగానే టీయుసీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జూన్ 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. 21న రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ర్యాలీ నిర్వహించి, పాత కలెక్టర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. 22న న్యాల్కల్ రోడ్డులో గల ఆర్.ఎన్ కన్వెన్షన్ హాల్లో ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. టీయుసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. నరేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే. రాజన్న మాట్లాడుతూ ఈ మహాసభలకు టీయుసీఐ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటిత, గ్రిగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తామని, గత పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలను రూపొందిస్తామన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు ఆర్థిక, హార్థిక సహకారం అందించి జయప్రదం చేయాలని వ్యాపార వర్గాలు, సంస్థలు, ఉద్యోగులు, కార్మికులు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శులు బి. మల్లేష్, డి. కిషన్, జిల్లా కోశాధికారి సాయన్న, జిల్లా నాయకులు మురళి, కిరణ్, రవికుమార్, నాయకులు గణేష్, సాయిబాబా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత్ రెడ్డికి స్వాగతం పలికిన జిల్లా వాలీబాల్ సంఘం బాధ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నిజామాబాద్ జిల్లా వాలీబాల్ సంఘం బాధ్యుడు ఎన్. వి. హనుమంతు రెడ్డికి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలిచారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న నల్లవెంకట హనుమంత్ రెడ్డి వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికై ఆర్మూర్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కాంతి స్కూల్ కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అధ్యక్షుడు ఆక్స్ఫర్డ్ కరస్పాండెంట్ స్కూల్ గణేష్, ఫిజికల్ డైరెక్టర్ భూపతి పుష్పగుచ్ఛంతో స్వాగతించారు.

## సైడ్ వాల్ లేక ఇబ్బందులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పట్టణంలోని విజయ మేరీ పాఠశాల సమీపంలో కాలువకు సైడ్ వాల్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బోధన్- బాన్స్ వాడ ప్రధాన రహదారి పై ఉన్న కాలువకు సైడ్ వాల్ నిర్మించించాలని అధికారులను కోరిన పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. సైడ్ వాల్ లేక పోవడం వలన గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలిపారు. వాహనాలు తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నాయని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కాలువ వద్ద సైడ్ వాల్ నిర్మించాలని కోరుతున్నారు.

## టీబి ని అశ్రద్ధ చేయవద్దు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

టీబి వ్యాధిని ఎట్టి పరిస్థితుల లోను నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్ బాల సుబ్రహ్మణ్యన్ అన్నారు. బుధవారం బోధన్ మండలం లోని రాజీవ్ నగర్ తండాలో టీబి ముక్తి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 83మంది నుంచి టీబి పరీక్షల కోసం షాంపిల్స్ సేకరించారు. 13మందిని ఛాతి ఏక్స్ రే పరీక్షలు కోసం బోధన్ ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ పిఎంఓ డాక్టర్ రూప, డాక్టర్ అషన్ గ్రామ కార్యదర్శి సుభాష్,ఆశ వర్కర్ రాజేశ్వరి ,వీరమణి, సుజాత తదితరులు ఉన్నారు

# తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించండి

### నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. 6వ జూనియర్ అండర్ 17 బాక్సింగ్ పోటీల ప్రారంభోత్సవానికి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గ్రౌం డ్ లో నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, స్నేహభావం, నలుగురిలో ఎలా మెలగాలో క్రీడలు నేర్పుతాయన్నారు. స్వతహాగా తాను బాక్సింగ్ క్రీడాకారుడునని, నా కాలేజ్ చదివేటప్పుడు మూడు సంవత్సరాలు బాక్సింగ్‌లో తర్ఫీదు తీసుకున్నానని తనకు బాక్సింగ్ లో ఉన్న అనుభవాన్ని ప్రస్తావించి మాట్లాడారు. తన యూపీఎస్సీ ఇంటర్వ్యూలో బాక్సింగ్ కు సంబంధించిన ప్రశ్నలు నాకు ఎంతో సహాయం చేశాయని గుర్తు చేసుకున్నారు. బాక్సింగ్ కోచ్ సంసముద్దీన్ ను, అంతర్జాతీయ క్రీడాకారుడు అర్జున అవార్డు గ్రహీత ఉషాముద్దీన్ ను శాలువా పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి నేతికుంట శేఖర్, అర్జున అవార్డ్ విన్నర్ హుస్సాముద్దీన్, జిల్లా బాక్సింగ్ కోచ్ సంసముద్దీన్, జిల్లా అన్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాసిన్ తరాడియా, రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో ర్యాంక్‌లోనే మంధాన




అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) బుధవారం తాజాగా ప్రకటించిన ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ క్రికెటర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రెండో ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. మహిళల క్రికెట్‌లో మంధాన అత్యంత నిలకడైన బ్యాటింగ్‌ను కనబరుస్తున్న సంగతి తెలిసిందే. భారత్ విజయాల్లో మంధాన తనవంతు పాత్రను సమర్థంగా పోషిస్తోంది. ప్రత్యర్థి ఎవరైనా తన మార్క్ బ్యాటింగ్‌తో రాణించడం మంధాన అలవాటుగా మార్చుకోంది. తాజా ర్యాంకింగ్స్‌లో మంధాన 729 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతోంది. కిందటిసారి కూడా మంధాన రెండో ర్యాంక్‌లోనే నిలిచిన సంగతి తెలిసిందే. ఇక లారా వోల్వార్డ్ (సౌతాఫ్రికా) టాప్ ర్యాంక్‌లోనే కొనసాగుతోంది. లారా 738 పాయింట్లతో అగ్రస్థానాన్ని కాపాడుకుంది. మరోవైపు ఇంగ్లండ్‌కు చెందిన నటాలి సివర్‌బ్రంట్ 719 పాయింట్లతో మూడో ర్యాంక్‌లో నిలిచింది. కిందటి ర్యాంకింగ్స్‌లో కూడా సివర్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఇంగ్లండ్‌కే చెందిన వికెట్ కీపర్ అమీ జోన్స్ తాజా ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానానికి ఎగబాకింది. కిందటి ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానంలో ఉన్న జోన్స్ ప్రస్తుతం టాప్5లో చోటు సంపాదించింది. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో జోన్స్ అద్భుత సెంచరీతో అలరించింది. దీంతో జోన్స్ ర్యాంక్ గణనీయంగా మెరుగుపడింది. ఆస్ట్రేలియాకు చెందిన ఎలిసె పేరీ ఐదో ర్యాంక్‌ను కాపాడుకుంది. అయితే విండీస్ క్రికెటర్ హేలీ మాథ్యూస్ రెండు ర్యాంక్‌లు కోల్పోయి ఆరో స్థానానికి పడిపోయింది. ఇంతకుముందు మాథ్యూస్ నాలుగో ర్యాంక్‌లో నిలిచింది. ఆస్ట్రేలియా బ్యాటర్ అలీసా హీలీ ఒక ర్యాంక్‌ను కోల్పోయి ఏడో స్థానానికి పడిపోయింది. చామరి ఆటపట్టు (శ్రీలంక) 8వ, బేథ్ మూనీ (ఆస్ట్రేలియా) తొమ్మిదో, ఆష్ గార్డ్‌నర్ (ఆస్ట్రేలియా) పదో ర్యాంక్‌లో నిలిచారు. భారత క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్ 15వ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 16వ ర్యాంక్‌ను దక్కించుకున్నారు. ఇక బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సోఫి ఎకిల్‌స్టోన్ (ఇంగ్లండ్) టాప్ ర్యాంక్‌లో కొనసాగుతోంది. 747 పాయింట్లతో ఎకిల్‌స్టోన్ అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆష్ గార్డ్‌నర్ (ఆస్ట్రేలియా), మెగాన్ షట్ (ఆస్ట్రేలియా) రెండో, మూడో ర్యాంక్‌ను కాపాడుకున్నారు. భారత స్టార్ బౌలర్ దీప్తి శర్మ నాలుగో ర్యాంక్‌ను పదిలం చేసుకుంది. మహిళల వన్డే టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్ రెండో, భారత్ మూడో ర్యాంక్‌లో నిలిచాయి.

## పేద రైతును మోసం చేసిన లోక భూపతి రెడ్డిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ దండి వెంకట్ డిమాండ్


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పేద రైతు కుటుంబాన్ని మోసం చేసిన న్యాయవాది లోక భూపతి రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బి ఎల్ పి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బహుజన లెఫ్ట్ పార్టీ ( బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ మాట్లాడుతూ ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 260/1, 260/2 లో 4 ఎకరాల 12 గుంటల భూమిని ఆర్మూర్ కు చెందిన లోక భూపతి రెడ్డి అనే న్యాయవాది ఖానాపూర్ గ్రామానికి చెందిన బోదాసు పెద్ద లక్ష్మి బిసి ఎ వడ్డెర కులానికి చెందిన ఆమె 1998వ సంవత్సరంలో లోక భూపతి రెడ్డి నుంచి కోనుగోలు చేయడం జరిగిందన్నారు. తరువాత బోదాసు పెద్ద లక్ష్మి పేరున గ్రామ అడంగళ్ పహాణిలో మండల రెవెన్యూ పంపిణీలో ఆమె పేరు నమోదు చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి బోదాసు పెద్ద లక్ష్మి పేరు బ్యాంక్ లోన తీసుకున్నది తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బోదాసు పెద్ద లక్ష్మికి కుటుంబానికి తెలియకుండా దొంగ చాటుగా లోక భూపతి రెడ్డి తన పేరుపైన పాస్ బుక్ పొంది గత 11 సంవత్సరాలుగా రైతు బంధు ద్వారా నాలుగు లక్షల తొంబై ఐదు వేల రూపాయలు పొందారని తెలిపారు. స్వయంగా లోక భూపతి రెడ్డి తన న్యాయవాది లెటర్ ప్యాడ్ పై డబ్బులు తీసుకున్నట్లు రశీదు ఇచ్చిన తరువాత, మళ్ళీ పాస్ బుక్ తన పేరుపైన తీసుకొని రైతు బంధు డబ్బులు తీసుకోని ఇటు పేద రైతును, అటు ప్రభుత్వాన్ని మోసం చేసిన న్యాయవాది లోక భూపతి రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోని 11 సంవత్సరాలుగా రైతు బంధు పేరుతో తీసుకున్న డబ్బులను తిరిగి రికవరీ చేయాలని తన పేరుపైన చేసిన దొంగ పట్టను రద్దు చేసి బోదాసు పెద్ద లక్ష్మికి భూ భారతిలో పాస్ బుక్ మంజూరు చేయాలని దండి వెంకట్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్. నర్సింహులు, బాధిత కుటుంబ సభ్యులు బోదాసు చిన్న బాలయ్య, బోదాసు నర్సయ్య, బోదాసు రాములు పాల్గొన్నారు.

## విరిగి పడిన చెట్లును తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



రెండు రోజుల క్రితం ఈదురు గాలులకు విరిగి పడిన చెట్లు తొలగించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈదురు గాలులకు బోధన్ నుండి మోస్రా రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగి పడ్డాయి .చెట్లు విరిగి రెండు రోజులు గడుస్తునప్పటికి వాటిని తొలగించలేదు . సంబంధిత అధికారులు ఒక్కరు కూడ స్పందించడం లేదని నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉండడం వలన రాత్రి పూట ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రయాణికులకు వాపోతున్నారు.

## ఎడపల్లిలో కారు బోల్తా...

### తృటిలో తప్పిన ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగికి ప్రమాదం...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులో మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కారు బోల్తా పడింది. అయితే, కారులో ప్రయాణిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళ్తున్న ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగి ప్రయాణిస్తున్న కారు ఎడపల్లి మండల కేంద్రం శివారుకు చేరుకోగానే భారీ వర్షం కారణంగా అదుపుతప్పింది. దీంతో కారు డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, కారులో ఉన్న ఉద్యోగికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. వర్షం కారణంగా రోడ్డుపై సరైన పట్టు లభించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బురద మయంగా మారిన ఎంఈఓ కార్యాలయం ప్రాంగణం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద గల అంగన్‌వాడీ కేంద్రం,ఎంఈఓ కార్యాలయ ప్రాంగణం ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతోంది. ప్రాంగణమంతా బురద, నీటి గుంతలతో నిండిపోవడంతో అంగన్‌వాడీ లబ్ధిదారులు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నపిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఈ బురద కారణంగా తరచూ జారిపడి గాయాలపాల వుతున్నారని సమాచారం. ప్రాంగణం బురదమయం కారణంగా ఎంఈఓ కార్యాలయానికి ఏదైనా పని మీద వచ్చే ప్రజలు కూడా ఈ బురద వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమై నందున ఈ సమస్య మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. బురద కారణంగా దోమలు పెరిగి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అంగన్వాడీ చిన్నారుల తల్లిదండ్రులు, లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అంగన్‌వాడీ, ఎంఈఓ కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చడానికి తగు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.స్థానిక అధికారులు ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన బురదను తొలగించి,ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. దీనివల్ల అంగన్‌వాడీ లబ్ధిదారులకు, చిన్నారులకు,ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించబడుతుందని పేర్కొంటున్నారు.

## రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు



రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో గురువారం ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## జిల్లా స్థాయి రెజ్లింగ్ ఎంపిక పోటీలు పూర్తి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు పూర్తయ్యాయి. ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అండర్ 15 జిల్లా స్థాయి బాలబాలికల పోటీలు మంచిప్ప గ్రామంలో నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఎంపికలు అసోసియేషన్ బాధ్యుడు దేవేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఆయా శరీర బరువు కేటగిరీలలో విభజించి పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ బహూకరించారు.

విజేతల వివరాలు : ప్రణతి 33కేజీ, రాజేశ్వరి 36కేజీ, గౌరి 39 కేజీ, మహేక్ 42కేజీ, సృజన 46 కేజీ, సువేణి 58కేజీ, హంసిని 62 కేజీ, బాలుర విభాగంలోశానిత్ 38కేజీ, అర్జున్ 41 కేజీ, వెంకటేష్ 44కేజీ, దీక్షిత్ 52 కేజీ, సుశాంత్ 57 కేజీ, కీర్తన్ 62 కేజీ, కేనిత్ 75కేజీ, బాయ్స్ గ్రేకో రోమన్ విభాగంలో అభిరాజు 38 కేజీ, సుదీప్ 44 కేజీ, ఆనంద్ 46 కేజీ, సాయికుమార్ 57 కేజీ, మణికంఠ 62 కేజీ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సంతోషి, వినోద్ హిమబిందు న్యాయ నిర్ణీతగా వ్యవహరించారు. గెలుపొందిన క్రీడాకారులను నిజాంబాద్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భక్తవత్సలం, మంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు అభినందించారు.

## సాగర్ రహదారిపై ఘోర ప్రమాదం

### కారు,ప్రైవేట్ బస్సు ఢీ ముగ్గురు దుర్మరణం,

### నలుగురికి తీవ్ర గాయాలు రంగారెడ్డి జిల్లా

### యాచారం మండలం, మాల్ సమీపంలో ఘటన

### అతివేగమే ప్రమాదానికి కారణం బస్సు

### క్యాబిన్‌లోకి ఇరుక్కుపోయిన కారు



యాచారం: రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, మాల్ సమీపంలోని సాగర్ ప్రధాన రహదారిపై ఎస్ఆర్ పెట్రోల్ పంపు వద్ద మంగళవారం అర్ధరాత్రి ప్రైవేట్ ట్రావెల్స్ బస్, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. ఇదే కారులో ఉన్న మరో నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. సిఐ నందీశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకులకు చెందిన వాసా సాయితేజ (24), డ్రైవర్ , వాసా పవన్‌కుమర్ (26) (కాంక్రీట్ డీల ర్) నగరంలోని బిఎన్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నారు. వాసా రాఘవేందర్ (22) వరంగల్‌లో చికెన్ సెంటర్‌లో సూపర్ వైజర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం తమ స్నేహితుడి పుట్టనరోజు సందర్భంగా నాగార్జునసాగర్, వైజాగ్ కాలనీలను సందర్శించి పార్టీ చేసుకొన్న అనంతరం తిరిగి నగరానికి వస్తున్నారు. ఇదేక్రమంలో మాల్ సమీపంలో ఎస్సార్ పెట్రోల్ బంక్ మీపంలోకి రాగానే సాగర్ వైపు వెళుతూ ఎదురుగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు అదుపుతప్పి కారును ఢీకొంది. సాయితేజ, పవన్‌కుమార్, రాఘవేందర్ అక్కడిక్కక్కడే దుర్మరణం చెందారు. కారులో ఉన్న మరో నలుగురు యువకులు వాసా సాయికుమార్, ఎం.సందీప్, ఈ.శివకుమార్, వాసా శివకుమార్ తీ వ్రంగా గాయపడ్డారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు పేర్కొన్నారు. చినుకులు పడుతూ రాత్రి వేళ రెండు వాహనాలు వేగంగా ఉం డడంతో కారు దూసుకువచ్చి బస్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయింది. పోలీసులు నాలుగైదు గంటలు శ్రమించి ఇరుక్కు పోయిన కారు నుండి మృతదేహాలను బయటకు తీశారు. క్షతగాత్రు లను ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్ఐ మధు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# ప్రమాదాల నివారణకు ఎడపల్లి పోలీసుల చొరవ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్-బోధన్ ప్రధాన రహదారిలో ప్రమాదాలను నివారించేందుకు ఎడపల్లి పోలీసులు అద్భుతమైన చొరవ తీసుకున్నారు.రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించారు.ఇటీవల ఎడపల్లి మండలంలో వీచిన బలమైన గాలుల కారణంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లు, వాటి కొమ్మలు ప్రమాదకరంగా మారాయి. సాధారణంగా,రోడ్లు భవనాల శాఖ అధికారులు రహదారి పర్యవేక్షణ చేసి,ప్రయాణికులకు ఆటంకం కలిగించే చెట్ల కొమ్మలను తొలగించాల్సి ఉంటుంది. అయితే, ఆశాఖ అధికారుల పర్యవేక్షణ లోపించడం, క్షేత్రస్థాయిలో పనిచేసే గ్యాంగ్‌మెన్ అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా మూలమలుపుల వద్ద రోడ్డుపైకి చొచ్చుకువచ్చిన కొమ్మల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలను చూడటం కష్టమవుతోందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారుల పనితీరుపై ఎడపల్లి మండల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారిలో ప్రమాదకరంగా పెరిగిన వృక్షాలను తొలగించాల్సిన బాధ్యత ఆశాఖ అధికారులదే అని స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించిన ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి,బుధవారం సాటాపూర్ గేట్ నుండి జమ్లం గేట్ వరకు రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించేందుకు స్వయంగా చర్యలు తీసుకున్నారు. ఎదురుగా వచ్చే వాహనదారులకు, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించారు. పోలీసులు స్వయంగా ఈ పనులు చేపట్టడం రోడ్లు భవనాల శాఖ పర్యవేక్షణ ఎంత కరువైందో తెలియజేస్తుందని మండలవాసులు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎస్సై వంశీకృష్ణారెడ్డి తీసుకున్న తక్షణ చర్యలను ఎడపల్లి మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## ఎడపల్లి మండలంలో

## అమ్మ మాట - అంగన్‌వాడీ బాట..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ఐసీడీఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం 17వ తేదీ వరకు జరగనుంది.ఎడపల్లి సెక్టార్ ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు విజయరాణి తులసి అంగన్వాడీ లో జరిగే కార్యక్రమం లో పాల్గొని వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బడి ఈడుకు చేరుకున్న పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడమని తెలిపారు. ఇందులో భాగంగా, ఎడపల్లిలోని తులసి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కొత్తగా పలువురు చిన్నారులను నమోదు చేసుకున్నారు.ముఖ్యంగా రెండున్నర నుంచి మూడు సంవత్సరాల వయసున్న పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకోవాలని విజయరాణి సూచించారు. అలాగే, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ఆటపాటలు ఉంటాయని, ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం లభిస్తాయని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు తులసి, ఆశావర్కర్లు, బాల బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జానకంపేట్ శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి

## ఆలయ భూముల పాక్షిక కౌలు వేలం పూర్తి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం, జానకంపేట గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయానికి చెందిన ఠానాకలాన్ గ్రామ పరిధిలోని మొత్తం 7ఎకరాల 5 గుంటల వ్యవసాయ భూమికి నిర్వహించిన కౌలు వేలంపాట పాక్షికంగా ముగిసింది.మూడు వేర్వేరు ప్రాంతాలలో ఉన్న భూమికి వేలం నిర్వహించగా, ఒక ప్రాంతంలోని భూమికి మాత్రమే కౌలుదారుడు దక్కాడు. ఈ కౌలు వేలంలో, సర్వే నంబర్లు 1104, 1105, 1107 లలో ఉన్న 1ఎకరం 15 గుంటల భూమిని ఠానాకలాన్ గ్రామానికి చెందిన రైతు ఏనుగు లక్ష్మణ్ రూ. 59,500 లకు కౌలుకు తీసుకున్నారు. అయితే, మిగిలిన రెండు ప్రాంతాల్లోని భూమికి సరైన ధర రాకపోవడంతో, ఆ భూముల వేలంపాటను వాయిదా వేసి,త్వరలో మళ్ళీ నిర్వహించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. ఈ వేలంపాట కార్యక్రమం నిజామాబాద్ సహాయ కమిషనర్ కార్యాలయ జూనియర్ సహాయకులు సుమన్ సమక్షంలో జరిగింది. ఈ వేలంలో ఠానాకలాన్ గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిట్ నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలి

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిట్నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తనిఖీలు నిర్వహించి బస్సులను సీజ్ చేయాలని, ఆయా విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో రాహుల్ కుమార్ కు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 780 పైగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఉన్నాయని విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న గాని పూర్తిస్థాయిలో అనేక బస్సులకు ఫిట్ నెస్ చేయించలేదని, ఫిట్నెస్ చేయించకపోవడం వలన గత ఏడాది అనేక సంఘటన జరిగి విద్యార్థులకు గాయాలయ్యాయని, ఫిట్నెస్ లేకుండా నడిపితే విద్యార్థులతో ప్రాణాలతో చెలగాటమే అని జీవో నెంబర్ 35 ను పాటించడం లేదని అన్నారు. కొన్ని విద్యాసంస్థలు కాలం చెల్లిన బస్సులను ఇంకా నడుపుతున్నారని గతంలోని అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.జిల్లా రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు దేవిక, నిఖిల్, దుర్గాప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రెంజల్ మండల కార్యవర్గ సమావేశం

### నూతన కార్యవర్గం ఎన్నిక...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్




భారతీయ జనతా పార్టీ రెంజల్ మండల కార్యవర్గ సమావేశం దూపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు రెంజల్. మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో,మండల ఇంచార్జి రచ్చ సుదర్శన్ ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. వైస్ ప్రెసిడెంట్లు గా దుంపల సంయుక్త, దేవోళ్ల యోగేష్, చుంచుల ప్రసాద్, లోలపు ఒడ్డెన్న లను, జనరల్ సెక్రెటరీలుగా ఈర్ల రాజు, గాండ్ల ప్రసాద్ లను, సెక్రెటరీలుగా జెల్ల రుక్మిణి, పార్ధ రమేష్, రఘుపతి లక్ష్మయ్య, మమ్మయి శివ లను, కోశాధికారి గా బండారి రవి లను ఎన్నుకొన్నారు. అలాగే బీజేవైఎం మండల అధ్యక్షులుగా అజయ్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మాజీ జెడ్పిటిసి మేక విజయను ఎన్నుకొన్నారు.నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశం రెంజల్ మండలంలో పార్టీ కార్యకలాపాలను మరింత ఉధృతం చేస్తుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, మాజీ మండల అధ్యక్షులు గోపికృష్ణ, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025



# భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ - నారాయణపురం రిపోర్టర్
గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఇప్పటికే సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో పలు గ్రామాల్లో ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది అన్నారు.శుక్రవారం పుట్టపాక గ్రామంలో 84 కి పైగా రైతులు భూసమస్యలపై దరఖాస్తులు అందచేశారు అని అన్నారు.భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జుబెర్,పంచాయతీ కార్యదర్శి సత్యం , కారోబార్ పోలగోని జంగయ్య ,రెవెన్యూ సిబ్బంది,గ్రామంలోని పలు పార్టీల నాయకులు,రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడికి ఘన సన్మానం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టానికి చెందిన పూరెళ్ల నితీష్ కుమార్ మంగళవారం నియామకమైన సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ ఆయనను బుధవారం ఘనంగా సన్మానించింది. అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి, పుస్తకాన్ని అందించి అభినందించారు.గతంలో పి డి ఎస్ యూలో జిల్లా కోశాధికారిగా, టీజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా కోకన్వీనర్ గా,ఎన్సిపి పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులుగా విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆయనకు సూచించారు.అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె, సభ్యులు ఎం.డి పాషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యే వివేక్ కు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

ఇటీవల రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామిని బుధవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ లో గల నివాసంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే వివేక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కదారి జీవన్ కుమార్, నాయకులు మాసు సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ గోదారి రమేష్, పెంచాల రాజలింగు, దుర్గం కుమార్ లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లు బాధితులకు అందజేత



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సిఈఐఆర్ పోర్టల్ తో గుర్తించి, బుధవారం బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో వారి సెల్ ఫోన్ లను వివిధ సందర్భాలలో పోగొట్టుకోగా, బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు నమోదు చేయగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న నాలుగు మొబైల్ ఫోన్ లను వెతికి, పట్టుకొని, బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఎవరైనా వారి మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా 24 గంటల లోపు ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోగలరని, దీంతో మొబైల్ ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పోయిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టడంలో ముఖ్య పాత్ర పోషించిన బెల్లంపల్లి 1టౌన్ సిఐ దేవయ్య, సిఈఐఆర్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ, సిబ్బందిని ఆయన అభినందించారు.

## టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన బచ్చు రాజా..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ కు టీపీసీసీ ఉపాధ్యక్షులుగా సముచిత స్థానం లభించందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా అన్నారు. రాష్ట్ర టి పి సీసీ ఉపాధ్యక్షులు గా నియమితులైన బండి రమేష్ ను ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చు రాజా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చు రాజా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో అందరికి ఎదుగుదల ఉంటుందని అన్నారు. కష్ట పడ్డ వారిని పార్టీ మర్చిపోదని, వారికీ సముచిత స్థానాన్ని అందిస్తుందని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి గా ఉన్న బండి రమేష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించడం చాలా సంతోషంగా ఉందని, మరిన్ని పదవులను పొందాలని ఆశభావం వ్యక్తం చేశారు. బండి రమేష్ ను కలిసిన వారిలో కూకట్ పల్లి కోఆర్డినేటర్ లక్ష్మయ్య, యువ నాయకుడు బచ్చు మల్లి తదితరులు ఉన్నారు...

## ఉద్యోగులందరూ రక్షణతో విధులు నిర్వహించాలి

**ఏరియా జిఎం జి దేవేందర్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఫాటల్ ఫ్రీ జూన్ - 2025 నెలగా మార్చడానికి రక్షణతో విధులు నిర్వహించాలని ఏరియా జిఎం జి దేవేందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏరియాలోని ఏరియా స్టోర్స్ లో నిర్వహించిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణిలో ఏదో ఒకచోట గనిలో ప్రమాదాలు జరిగి, కార్మికుల మరణాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాల నివారణకై గత మూడు సంవత్సరాలుగా ప్రతి జూన్ మాసంలో ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణ పై అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగులు రక్షణ సింగరేణి బాధ్యత అని, ఉద్యోగులు రక్షణతో పని చేయాలని, ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్నారు. రక్షణ అనేది ఇంటి నుంచే ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యోగులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి, సింగరేణి తోడ్పడాలని కోరారు. ఉద్యోగులు విధులు నిర్వహించే సమయంలో రక్షణ సూత్రాలు పాటించి, తగిన జాగ్రత్తలు తీసుకొని, ఎస్ఓపి, ఎస్ఎంపి ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. జూన్ మాసంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజిఎం ఈ అండ్ ఎం వై వెంకటరమణ, ఏరియా రక్షణ అధికారి మాటూరి రవీందర్, ఏరియా స్టోర్స్ డివైజిఎం సురేష్, ఇంజనీర్ శశిధర్, 132కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ఇంజనీర్ శంకర్ మూర్తి, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సేఫ్టీ కమిటీ సభ్యులు ఈ రాజేశ్వరరావు, స్టోర్స్ అసిస్టెంట్ పిట్ కార్యదర్శి కే ఓదేలు, అసిస్టెంట్ కార్యదర్శి కే శ్రీనివాస్, స్టోర్స్ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని రైతులకు జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచారకులు(ఏడిఏ) బానోత్ ప్రసాద్ తెలిపారు. మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలానికి 473 జీలుగ బస్తాలు రాగా, ఇప్పటివరకు 150 బస్తాల పంపిణీ జరిగిందని, ఒక్కో బస్తా 30 కిలోల పరిమాణం కలిగి, రెండు నుంచి రెండున్నర ఎకరాలలో పచ్చిరొట్టగా సాగు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ విత్తనాలతో దాదాపు ఒక ఎకరానికి 12 మెట్రిక్ టన్నుల పచ్చిరొట్ట నేలకు జమ కావడంతో భూమి సారవంతమవుతుందని,చౌడు నిర్మూలనకు సైతం జీలుగ సాగు ఉపకరిస్తుందని తెలిపారు. కావున మండలంలోని ప్రతి వరి సాగు చేస్తున్న రైతు తప్పనిసరిగా జీలుగను పచ్చిరొట్టగా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, విస్తరణ అధికారి ముత్యం తిరుపతి లు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌కి బలం, బలగం బండి రమేష్...

**శుభాకాంక్షలు తెలిపిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...**

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



టీపీసీసీ ఉపాధ్యక్షునిగా నియమితులైన పేద మధ్యతరగతి బడుగు బలహీన శ్రామిక వర్గాల ఆశాజ్యోతి బండి రమేష్ ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి . పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న బండి రమేష్ అన్నకి ఉపాధ్యక్షుడు నియమించడం చాలా సంతోశకరమైన విషయమని వ్యక్తం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా ఆయన కృషి చేస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఏస్సీ సెల్ అద్యక్షుడు బందీగ బాల నర్సింహా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముప్పురి బాలరాజు, ఎస్ కే వాహజ్ తదితరులు పాల్గొన్నారు..

## తీన్మార్ మల్లన్నకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి మళ్లీ పోటీ చెయ్..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎప్పటికప్పుడు అగ్రకుల ఆదిపత్యం అంటూ వాస్తవం లేని ప్రచారం చేస్తూ సమాజాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్రకుల అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు మందటి నరేష్ చౌదరి సూచించారు. వికాసం, అభివృద్ధి, ఉపాధి గురించి మాట్లాడాల్సిన సమయంలో కొందరు స్వార్థ పరులు స్వప్రయోజనాల కోసం కుల రాజకీయాలను వాడుతున్నారని.. వారిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఒకరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి పసలేని వాదనలను గుర్తించలేనంత అమాయకులు తెలంగాణ ప్రజలు కారని ఆయన విమర్శించారు. తెలంగాణను ఏ ఒక్క కులం పాలించటం లేదనీ.. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాల ఓటర్ల తీర్పుతో ప్రస్తుత పాలన నడుస్తుంది అన్నారు. ఇందులో బిసి, ఎస్సీ, ఎస్టీ, హిందువులు, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం ఉందన్నారు. ప్రజలకు కావాల్సింది మంచి విద్య, నాణ్యమైన వైద్యం, పరిశ్రమలు శాంతిభద్రతలు అన్నారు. అటువంటి వాటిని ప్రజలకు అందించేందుకు పోరాడే వారి నిజమైన రాజకీయ నాయకులు అవుతారన్నారు. అంతేకానీ తమ స్వార్థ రాజకీయాల కోసం కులాలను, మతాలను ఎర వేసి ప్రయోజనాలు పొందే కొందరు వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్న లాంటి స్వార్థపర వ్యక్తులు పదవుల కోసం ఇటువంటి చిల్లర రాజకీయాలు చేస్తే తెలంగాణ సమాజం తరిమికొడుతుంది అన్నారు. తెలంగాణకు అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది కులాలు మతాల వల్ల కాదు. సమాజాన్ని చీల్చి తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపట్టే వారిదే. తెలంగాణకు సమైక్యత, అభివృద్ధి, దార్శినిక నాయకత్వం అవసరం అన్నారు. అంతేకానీ సమాజంలో కులమత బేధాలు విడిచి సమైక్యంగా ఉన్న ప్రజలు, వర్గాల మధ్య కుల చిచ్చుపెట్టే తీన్మార్ మల్లన్న లాంటి స్వార్థపర నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్నకు దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్సీ కి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి స్వార్థపర నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో భూ భారతి భూమి హక్కుల చట్టం సదస్సు..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

జగన్నాధపురంగ్రామం లో రైతు వేదిక నందు భూ భారతి భూమి హక్కుల చట్టం సదస్సు చింతకాని మండలం అధికారులు నిర్వహించడం జరిగినది. భూ భారతి (భూమి హక్కుల) చట్టం లో భూ సమస్యలు ఉన్నవారు నుంచి దరఖాస్తులు తీసుకొని భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించినది. భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం జరుగుతుంది. అని అనేక పరిశోధనవిశేషణ, మేధావుసలహాలు ద్వారా ఈ తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టం నిర్వహించింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగినది.



## నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు ..

**గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి**

**కేకే 5 గని మేనేజర్ శంభు నాథ్ పాండే**

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ శంభు నాథ్ పాండే సూచించారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయన్నారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెలా కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరయ్యి, తగినన్ని మాస్టర్లు లేక, డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని, దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ, అటు వారి కుటుంబాలకు, ఇటు సింగరేణికి భారం కావద్దని కోరారు. గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యేందుకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వారిలో మార్పు వచ్చి, విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని వెంటిలేషన్ అధికారి శంకర్, సంక్షేమ అధికారి ఆకుల రవళి, కార్యాలయ సూపరింటెండెంట్ బుచ్చయ్య లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025
6

# కాంగ్రెస్ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలా విమర్శలు

**అదిలాబాద్ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలా భారతీయ జనతా పార్టీపై విమర్శలు చేస్తున్నారన్నారని అదిలాబాద్ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్ అన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంగా, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సాగుతున్న నరేంద్ర మోదీ పాలన 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 11 సంవత్సరాల్లో జరిగిన దేశాభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళలు బడుగు బలహీన వర్గాల సాధికారత వంటి అంశాలపై నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్, వివిధ రంగాల నిపుణులతో జరిగిన చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్, మాజీ రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ గౌడ్ హాజరయ్యారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశాన్ని ఉద్దేశించి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలా బిజెపిపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ రెండు ఒకటేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమలపై సీబీఐ చేత విచారణ చేయించాలన్నారు. అవినీతి పాలనపై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టారని, అదే తరహాలో కాంగ్రెస్ పార్టీని త్వరలోనే ప్రజలు బొంద పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గత 11 ఏళ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సరిహద్దులను సురక్షితంగా ఉంచిందని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను, వైమానిక స్థావరాలను కూల్చివేసిన మోదీ నేతృత్వంలోని నవ భారతం కేవలం శాంతి గురించి మాట్లాడి సరిపెట్టదని, శత్రువు గడ్డపై అడుగుపెట్టి ప్రవేశించి ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తుందని నిరూపించిందన్నారు. ఉగ్రవాదం, నీరు, వాణిజ్యం కలిసి కొనసాగలేవని.. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని ప్రధాని మోదీ పాకిస్థాన్ కు స్పష్టమైన, బలమైన సందేశం ఇచ్చారు. భారత గడ్డపై ఎలాంటి దాడి జరిగినా యుద్ధ చర్యగా పరిగణిస్తామని ప్రధాని మోదీ యావత్ ప్రపంచానికి స్పష్టం చేశారు. సరిహద్దుల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల భద్రతకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంక్షోభ సమయంలో కేంద్ర ప్రభుత్వం రుజువు చేసిందన్నారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఆపరేషన్ గంగా, ఆఫ్ఘనిస్తాన్ ను తాలిబన్లు ఆక్రమించుకున్న సమయంలో ఆపరేషన్ దేవి శక్తి, కోవిడ్ లో వందే భారత్ మిషన్ ద్వారా మోదీ ప్రభుత్వం లక్షలాది భారతీయులను విదేశాల నుంచి సురక్షితంగా తీసుకొచ్చిందని గుర్తు చేశారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇతర దేశాల పౌరులు కూడా భారత జెండాను ఎగురవేసి తమను తాము రక్షించుకున్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలను అందిస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లకు పైగా పక్కా గృహాలను నిర్మించారని, జల్ జీవన్ మిషన్ కింద 15 కోట్లకు పైగా గృహాలకు నల్లా నీరు లభించిందని, స్వచ్ఛ భారత్ అభియాన్ కింద 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించారని, ఇవి మన తల్లులు, అక్కచెల్లలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించాయన్నారు. ప్రధాని మోదీ వారసత్వమూ, అభివృద్ధి ఫార్ములాను అనుసరిస్తున్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్, వరంగల్, కరీంనగర్ స్టేషన్లను ఇప్పటికే ప్రధాని మోదీ వర్చువల్ ప్రారంభించారని.. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లు కేటాయించింది కేంద్ర సర్కారు అదనంగా 39 మోడల్ రైల్వే స్టేషన్ల పునః నిర్మాణానికి రూ.400 కోట్లు వెచ్చిస్తోందన్నారు. సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణానికి ప్రత్యేకంగా రూ.720 కోట్లు కేటాయించింది కేంద్రం ఇదే తరహాలో నాంపల్లి, కాచిగూడ వంటి చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్టేషన్లను కూడా ఆధునికీకరిస్తోంది కేంద్ర సర్కారు అని చెప్పారు. రూ.6,150.73 కోట్ల ఆర్థిక సహాయం మంజూరై 3,806.96 కోట్లు విడుదలయ్యాయని, పీఎం గ్రామ సడక్ యోజన క్రింద 2024 వరకు 14,331 కి. మీ రోడ్లు మంజూరై 12,800 కి.మీ పూర్తి అయ్యాయని ఆయన వివరించారు. 551 వంతెనలు మంజూరై 383 వంతెనలు పూర్తయ్యాయని, దీనిపై రూ.4,948 కోట్లు వ్యయం జరిగిందన్నారు. పీఎం జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) కింద ఇప్పటివరకు మొత్తం 82,59,718 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయని, గత 30 రోజుల్లో 6,268 కార్డులు విడుదలయ్యాయని, 2019 నుంచి 2025 వరకు, జాతీయ రహదార్లు మొత్తం 1,488 కిలోమీటర్లు నిర్మించబడినవి, దీనిపై రూ.19,000 కోట్లు వ్యయం జరిగిం దన్నారు. పీఎం ఉజ్వలా యోజన కింద 2025 మార్చి వరకు 11,84, 203 గ్యాస్ కనెక్షన్లు విడుదల చేయబడ్డాయ పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన క్రింద అంత్యోదయ అన్న యోజన ద్వారా 5.67 లక్షల కుటుంబాలు, మొత్తం 1.9 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతన్ కార్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, నాగ్గోల్ల లక్ష్మి నారాయణ, ఇప్పాకాయల కిషోర్, నాగరాజు, ఆనంద్ రావు, తారక్ వేణు, మాస్టర్ శంకర్, సందీప్, నారాయణ యాదవ్, పడల భూపతి, చిరంజీవి, విజయ్ కృష్ణ, హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బడులు రేపే పునఃప్రారంభం..! ప్రభుత్వ బడుల్లో సర్వం సిద్ధమా..?

**ఈ సరియైన అరోకొర వసుతులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తిప్పలు తప్పేనా..?**

**టాయిలెట్స్ ,బాత్రూమ్స్ సమస్య ఇప్పటికైనా తీరేనా..?**

**బడిబాటతో ప్రయోజనం ఎంతవరకు..?**

**ఎంత మందిని చేర్పించారు.!**

**ప్రభుత్వ బడులను చిన్నచూపు చూడకండి ప్రభుత్వానికి విన్నపం..!**

**మౌలిక వసతులను కల్పించండి..!**

**తెలుగు నాడు స్టూడెంట్ ఫెడ రేషన్ బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి పుట్ట భాస్కర్**



టైమ్స్ ఆఫ్ వార్త బాన్సువాడ:

వేసవి సెలవులతో మూసుకున్న బడులు రేపటితో సెలవులు ముగించుకుని పునః ప్రారంభం కాబోతున్నాయి 2025 26 అకాడమిక్ విద్య సంవత్సరానికి రేపటితో మొదలు కాబోతుంది. అందుకని ప్రభుత్వం బడులలో విద్యార్థులకి కావలసినటువంటి అవసరాలను తీర్చడానికి ఎలాంటి పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తుంది.! ఇప్పటికీ కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాల పాఠ్యపుస్తకాలు మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాలకు చెరవేసింది.! బట్టలను సంబంధిత ఐకేపీ వారికి అప్పగించింది..! అక్కడి నుండి పుస్తకాలు సంబంధిత పాఠశాలలకు చేరుకున్నాయి..! అయితే కొన్ని చోట్ల పాఠ్యపుస్తకాలు కొన్ని తక్కువ రావడం జరిగింది..! ఇందులో కొన్ని తరగతులకు చెందిన సబ్జెక్టు పాఠ్యపుస్తకాలు పూర్తిగా రాలేదు..! అలాగే విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో తీసుకోవాల్సిన నాణ్యమైన భోజనానికి కావలసిన వంట సామాగ్రిని అలాగే నాణ్యతను ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగకుండా చూసుకోవాలి...! ఎందుకంటె గత సంవత్సరం చాలా చోట్ల స్కూలు మొదలవగానే చాలామంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకి గురికావడం జరిగింది..! ఇలాంటి సంఘటనలు దుర్ఘటనలు కాకుండా చర్యలు తీసుకోవాలి..! మంచి ప్రామాణికమైన విద్యతో అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదివేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని...!అన్ని చోట్ల మౌలిక వసతులు కల్పిస్తూ టాయిలెట్స్, బాత్రూమ్స్, ఏర్పాటు చేయాలని తెలుగు నాడు విద్యార్థి సంఘం తరఫున, బీసీ సంఘం తరఫున ప్రభుత్వాన్ని కలెక్టర్ని కోరుతున్నాను...!

# పంచాయతీ కార్యదర్శి ప్రాణం తీసిన అక్రమ సంబంధం..!

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం





పిట్లం మండలంలోని చిన్న కొడపగల్ కార్యదర్శి హత్యకు అక్రమ సంబంధమే కారణమని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. బుధవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 5 న ఇంటి నుంచి వెళ్లిన చిన్న కొడపగల్ పంచాయతీ కార్యదర్శి దారావత కృష్ణ తిరిగి రాలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 7 న చిన్న కొడపగల్ గ్రామంలో రెడ్డి చెరువులో కృష్ణ హత్యకు గురి అయ్యాడు. బాన్సువాడ డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసుల విచారణలో చిన్న కొడపగల్ గ్రామానికి చెందిన లింగాంపేట్ మల్కయ్య, అతని భార్య సుజాత, వారి కులస్తులు ఏరానోళ్ళ బాలరాజు, లింగాంపేట్ మలకయ్య అనే నలుగురు హత్యకు కారణమని తెలియడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. 8 నెలల క్రితం సుజాత భర్త మల్కయ్య బతుకు దెరువు కోసం హైదరాబాద్ వెళ్లి 3 నెలల పాటు కూలి పని చేసి తిరిగి వచ్చి గ్రామంలో ఉంటున్నాడని తెలిపారు. ఇంటికి వచ్చినప్పటి నుంచి భార్య సుజాతకు పంచాయతీ కార్యదర్శి కృష్ణతో అక్రమ సంబంధం ఉందని తెలిసి ఇరువురి మధ్య గొడవలు జరిగేవన్నారు. భార్యాభర్తల కాపురం చక్కదిద్దుకోవడం కోసం కృష్ణను హత్య చేయాలని ఇద్దరు కులస్తులు సహకారంతో పథకంలో భాగంగా ఈ నెల 5 న సుజాత ఫోన్ నుంచి కృష్ణకు ఫోన్ చేసి రప్పించాము అని తెలిపారు. పథకంలో భాగంగా నలుగురు కలిసి కత్తి, గొడ్డలి, ఇనుప రాడ్డు, రోకలి తో కొట్టి హత్య చేసి రెడ్డి చెరువులో పారేశాము అని తెలిపారు. ఈ మేరకు నలుగురిని అరెస్టు చేసి రిమాండ కు తరలిస్తున్నామని, వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, గొడ్డలి, ఇనుప రాడ్డు, 2 మోటార్ సైకిళ్ళు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసు త్వరగా ఛేదించిన బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్, ఎస్సై రాజు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రమేనా...?

**పిట్ నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డెకితే వెంటనే సిజ్ చేయాలి**

**వేసవి సెలవుల కారణంగా స్కూల్ బస్సుల పిట్ నెస్ పై దృష్టి పెట్టని ఆర్టిఏ అధికారులు..**

**ఏ ఐ ఎస్ బిజిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి జిల్లాలోని వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు మూత పడగా ప్రైవేట్ స్కూల్ బస్సులు ఎక్కడికక్కడే ఉండిపోయాయి,మరి కొన్ని శుభాకార్యలకు,విహారాయత్రాలకు ప్రైవేట్ స్కూల్ బస్సులనూ అద్దెలకు ఇవ్వడంతో తాజాగా అవి కూడా పిట్నెస్ సమస్యలకు తలెత్తాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నేల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవెట్ స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఆర్టిఏ అధికారులు రోడ్డుపైకి అనుమతించలని,చాలా రోజులగా బస్సులనూ నడపకపోవడంతో ప్రమాదలకు గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇకపై ప్రైవెట్ స్కూల్ కు చెందిన అర్హత సామర్థ్యం,డొక్కు బస్సులు రోడ్డెకితే ఆర్టిఏ అధికారులు వెంటనే ఆ బస్సులనూ సిజ్ చేయాలనీ ఆయన పేర్కొన్నారు.రేపే తెరుచుకొనున్న పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యం లో ఆర్టిఏ రవాణా శాఖ అధికారులు ప్రైవెట్ స్కూల్,కళాశాలల యాజమాన్యలతో బస్సుల పిట్నెస్ తప్పనిసారి వెంటనే చేయించుకొవాలని అవగహన కల్పించాలని ఆయన అధికారులను కోరారు...

**ఈ నిబంధనలు తప్పనిసరి**

ప్రైవెట్ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయించడంతో పాటు నాలుగు వైపుల స్కూల్ పేరు ఫోన్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలి.డ్రైవర్ కు ఐదు ఏళ్ల సీనియర్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా అధికారులకు తీయలియజేయాలి.బస్సు క్లినర్లు కొత్త వ్యక్తులు స్కూల్ బస్సులను నడుపారాదు.బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఏయిడ్ బాక్స్ తో పాటు శానిటైజర్ అందుబాటులో ఉంచాలి.బస్సులో డ్రైవర్ కు కనపడేలా ఇరువైపులా అద్దాలు,ఎమర్జెన్సీ డోర్ ఉంచాలి.బస్సుల డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో హేల్త్ ధ్రువీకరణ పత్రాన్ని అందించాలి.అగ్ని ప్రమాదాలు సంబావించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫైర్ ఎక్సిటింగ్ విషర్ లు ఉంచాలి...

## జుక్కల్ ఎమ్మెల్యేను పరామర్శించిన కాటేపల్లి నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్ ను బుధవారం పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే కాటేపల్లి గ్రామ ప్రజల యోగ క్షేమాలను నాయకులకు అడిగి తెలుసుకున్నారు.వ్యవసాయం ఎలా సాగుతుందని,విత్తనాలు మొలకెత్తినాయా,తుకాలు పోసినారా అని అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం కుదుట పడగానే కాటేపల్లి గ్రామంలో సభను ఏర్పాటు చేసుకుందామని నాయకులు కోరగా ఎమ్మెల్యే అందుకు సమ్మతించారు.కాటేపల్లి లో విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు గురించి ఎమ్మెల్యేను నాయకులు కోరగా త్వరలో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్,నాయకులు ఇస్మాయిల్ పటేల్,మల్లప్ప పటేల్,మొగుల గౌడ్,చౌటకురి శంకర్, తదితరులు, పాల్గొన్నారు.

## సయ్యద్ మెహరాజ్, సయ్యద్ ఆమిన్‌ల జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామ యువనాయకులు సయ్యద్ మెహరాజ్, సయ్యద్ ఆమిన్ జన్మదిన వేడుకలను మండల నాయకులు, గ్రామ పెద్దలు. యువకులు,గ్రామ అంబేద్కర్ సంఘం సభ్యులు,మిత్రబృందం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పుల దండవేసి జై భీమ్ నినాదాలు చెయ్యడం జరిగింది. కేక్ కటింగ్ ,శాలువాలు, పూల దండలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్. కె. శ్రీనివాస్ రెడ్డి, మాజి ఏఎంసి ఛైర్మెన్.నెర్రె నర్సింలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.సతీష్ గౌడ్, గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు.పట్లోళ్ల పర్వారెడ్డి,మాజి ఉప సర్పంచ్. మంద శ్రీనివాస్, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, మండల నాయకులు.గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, మన్నె రమేష్, జోగోళ్ల మోహన్, డాక్టర్ సాయిలు, మన్నెసురేష్, బేగరిసాయిలు, బాన్సువాడ నుండి పెద్ద ఎత్తునవచ్చిన. ఇషాఖ్ భాయ్, అహ్మద్ భాయ్మిత్రబృందం ,సమీర్ ఖాన్. షాదుల్లా. అల్తామశ్ మిత్రబృందం ప్రతినిధులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ పున ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోని నాల్గవ అంగన్వాడి సెంటర్ ను బుధవారం పున ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు సరోజ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలోని పరిసరాల పరిశుభ్రతను చేసి , ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సరోజ, ఏఎన్ఎం రుక్మిణి లు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు ఎల్లవేళలా ప్రోటీన్లు, విటమిన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అమ్మఒడి అంగన్వాడి బడి అని, చిన్నారులకు మరింత మెరుగైన విద్యను అందించేందుకు అంగన్వాడి సెంటర్లు మొదటి దశనుండే ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ అభ్యున్నతికి పాటుపడుతున్నాయన్నారు. అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు ఆహారాన్ని సైతం అందజేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అత్యవసర సమయాల్లో తమను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సునీత, ప్రవళిక,పద్మలత, అరుణ, అంజలి, గౌతమీలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుని కలిసిన విజయ భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




ఇటీవలే అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి , ఖత్గావ్ గ్రామ మాజీ సర్పంచ్ జీవన్ యువజన కాంగ్రెస్ నాయకులు రాజు రెడ్డి ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రిజ్వాన్, ముత్యంలో బుధవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యేఆరోగ్యం, క్షేమ, సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025


# అధిష్టానం షార్ట్ సర్వే..

## మొదటి పేజీ తరువాయి



పరిణామాలను అధిష్టానం నిష్ఠంగా పరిశీలిస్తుంది. వారి ఎలా నియంత్రించాలన్న విషయం పై సుదీర్ఘ చర్చలు జరుపుతుంది. అంతేగాక తెల్లగడ్డ రాష్ట్రంలో ఎస్సీ బీసీ ఎస్టీ రెడ్డిలతోపాటు ఇతర సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని సమర్ధ్యల్యం చేసేందుకు, వారిని బుజ్జగించి నచ్చ చెప్పేందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ హై కమాండ్ ఆచితూచి అడుగులు వేస్తుంది. అంతేగాక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అనంతరం రాజకీయ పరిణామాల ను నిశితంగా పరిచి పరిశీలిస్తూ సీనియర్/జూనియర్ వివాదాలను పులిస్టాప్ పెట్టాలనే దృక్పథంతో 18 నెలల క్రితం ఎంపికైన కాంగ్రెస్ ప్రభుత్వం,తన రాష్ట్ర ముఖ్యమంత్రి, క్యాబినెట్ మంత్రు లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య ప్రభుత్వ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు, వారు నిర్వహించే పని తీరుపై ప్రజలు ఏమని అభిప్రాయపడుతున్నారో (గుడ్ గవర్నెన్స్, అకౌంటబిలిటీ,కోసం అధికార యంత్రాగం ప్రజలకు ఉపయోగపడుతుందా అన్న అంశాలపై "పీపుల్స్ పల్స్" వారి పనితీరును తెలుసుకునేందుకు అధిష్టానం మొదటి 6నెలలు, తదనంతరం 12 నెలల కాలంలో పీపుల్స్ పల్స్, హాజీ మహేష్, అగ్ని న్యూస్, నీకు వర్గాలు, వంటి సంస్థలతో సమగ్రంగా, శాస్త్రీయంగా సర్వే నిర్వహించి ఫీడ్ బ్యాక్ ను అధిష్టానం తన దగ్గర ఉంచుకుంది. అధిష్టానం నిర్వహించిన సర్వేల కారణంగా ఐదు సార్లు వాయిదా పడ్డ మంత్రివర్గ విస్తరణ కూడా సర్వే సంస్థలు కాంగ్రెస్ నాయకుల పెర్ఫార్మెన్స్, పబ్లిక్ అభిప్రాయం, ఆయా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రజలతో వ్యవహరిస్తున్న తీరు పై ఫీడ్ బ్యాక్ ఆధారంగా సర్వే సంస్థలు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారుల పనితీరు ఆధారంగా ఏ,బి సి డి లు గా విభజించి సిద్ధం చేసిన నివేదికలను అధిష్టానం తన దగ్గర ఉంచుకుంది. 60 శాతం ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవ ర్గాలలో ప్రజల మన్ననలను పొందలేక పోతున్నారన్న విషయాలను సర్వే నిఘా సంస్థలు వారి నివేదికలలో సవివరంగా పొందుపరిచినట్లు విశ్వసినీయ సమాచారం. అంతేగాక సర్వే ఆధారిత గ్రేడ్ల ఆధారంగా సి డి గ్రేడ్లు పొందిన మంత్రులకు భవిష్యత్తులో కీలక శాఖలో నిర్వహించకుండా ప్రాధాన్యత తగ్గిం చిన శాఖలను కేటాయించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు విశ్వసియ సమాచారం. సర్వేల ఆధారంగా ప్రస్తుతం క్యాబినెట్లో కొనసాగుతున్న కొంతమంది సీనియర్ మంత్రుల శాఖలలో మార్పులు చేర్పులు చేస్తూ బ్యాలెన్స్ చేసేందుకు అధిష్టానం, ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉండగా గతం లో కేసీఆర్ ప్రభుత్వం 2014లో 11 మందితో ప్రారంభమై మరో ఆరుగురితో మంత్రివర్గ విస్తరణ చేసి కొనసాగి%శీ%చిన విషయం తెలిసిందే. అంతేగాక 1980, 1981 లో టి అంజయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో 72 మంత్రులతో ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ మంత్రివర్గ విస్తరణ ఏర్పాట్లు చేసిన విషయం కూడా తెలిసిందే.కీలక పదవులలో ఉండి మొదటి ఆరు నెలల తర్వాత ముఖ్యమంత్రి,, క్యాబినెట్ మంత్రులు పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ముఖ్య అధికారులు వారి తీరుపై అధిష్టానం గుట్టు చప్పుడు కాకుండా సర్వే సంస్థలతో శాస్త్రీయంగా సర్వే నిర్వహించుకుని తమవద్ద ఉంచుకుంది. 12 నెలల పదవీకాలంలో సర్వే సంస్థలు నిర్వహించిన ని నివేదికల తో పాటు,18 నెలల ప్రభుత్వం పూర్తి చేసుకున్న సమయంలో వారి పనితీరుపై సర్వే సంస్థలతోపాటు నిగా సంస్థలు ఇచ్చిన నివేదికల ఆధారంగా అధిష్టానం చర్యలు చేపడుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సర్వే నివేదికల ఆధారంగా మంత్రులు పార్లమెంట్ సభ్యులు ఎమ్మెల్యేలు ప్రజల విశ్వాసం పొందలేకపోయిన వారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరిస్థితిని ఎలా చక్కదిద్దుతారన్న అంశాలపై, నిలకడ లేని ప్రజా ప్రతినిధులు ఎలా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారన్న విషయాలపై సుదీర్ఘంగా చర్చోప చర్చలు జరుపుతున్నట్లు విశ్వసినీయ సమాచారం. ఇంతవరకు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల్లో కలిసి వారితో మమేకమై ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయకపోతే వారి నడే వాడికతో వాటికి ఏమైనా లాభం చేకొస్తుందా లేక పార్టీ నష్టపోతుందా అన్న విషయాలపై అధిష్టానం దృష్టి సారించినట్లు తెలిసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అధిష్టానం, రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ సర్వే సంస్థలతో నిఘాసంస్థలతో సర్వే జయంతి గ్రేడ్లు ఇవ్వడంతో మరికొందరు నాయకులు మదన పడుతున్నారు. మరికొందరైతే గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఈ పద్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఆధిపత్యాన్ని చేలాయించేందుకు తన దగ్గర ఉన్న ముఖ్యమైన శాఖలను తన దగ్గరనే ఉంచుకొని కొన్ని ఆ ప్రధాన్యత శాఖలకు నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన మంత్రులకు కేటాయించి ఏబిసిడి గ్రేడ్ వ్యవహారం చిలికి చిలికి వానగా మారి మంత్రి పదవులను ఆశపడి భంగపడిన ఆశవాహుల తో కలిసి టీ అంజయ్య హాయంలో జరిగిన వ్యవహారాలు పునరావృత్తం అవుతాయా వేచి చూడాల్సిదేనని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు.

## భూ సమస్యల పరిష్కారం కొరకు

## నేడు ధర్మారం, చిల్లర్గిలో రెవెన్యూ సదస్సు..

### డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త , పిట్లం

భూ సమస్యల పరిష్కారం కొరకు పిట్లం మండలంలోని ధర్మారం, చిల్లర్గి గ్రామాలలో గురువారం రోజు న రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు.ఈ రెండు గ్రామాల కు సంబంధించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు లో అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ శాఖ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రక్తదాతలకు సర్టిఫికెట్లు జారీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో బుధవారం రక్తదానం చేసిన ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులకు సర్టిఫికెట్లను బాన్సువాడ సబ్ కలెక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి అందజేశారు. సబ్ కలెక్టర్ డాక్టర్ కొప్పిశెట్టి కిరణ్మయి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి చేయాలని, ఇలా రక్తదానం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండావ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, గర్భిణీ స్త్రీల కోసం రక్తం ఇవ్వడం వల్ల ఇద్దరి ప్రాణాలను కాపాడిన ప్రాణ దాతలు అవుతారని, మరిన్ని స్వచ్ఛంద సంస్థలు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలనీ, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు సమాజంకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలను చేయాలనీ అన్నారు.రక్తదానం చేసిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు అయ్యల సంతోష్, జిల్లా అధ్యక్షులు బంగారు రవి,బేజుం సంతోష్,దాత్రిక్ విట్టల్,దడెకర్ సురేష్, మహేందర్,రోటే సాయిలు, బక్రె అనిల్, తదితరులు, పాల్గొన్నారు.

## సంగమేశ్వర్ కాలనీలో ఘనంగా

## అమ్మ మాట-అంగన్వాడి బాట మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



అమ్మ మాటబి అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా బుధవారం బాన్సువాడ లోని సంగమేశ్వర కాలని అంగన్వాడి కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది,నూతనంగా నమోదైన పిల్లలను కేంద్రమునకు ఆహ్వానించడం జరిగింది . సెల్ఫీ విత్ అంగన్వాడ సెంటర్ పేరుతో సెల్ఫీ కార్నర్ పెట్టడం జరిగింది. ప్రీస్కూల్ పిల్లలకు గర్భిణీ బాలింతల కు ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ప్రైవేటు స్కూల్ కు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించం జరుగుతుందని, పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో నమోదు చేయాలని, తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది, అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఆట సామాగ్రిని బోధన పరికరాలను ప్రీస్కూల్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది. ప్రతి అంగన్వాడి కేంద్రాలలో బడి గంట ) పెట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మహానంద తోపాటు సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## భార్యతో గొడవ.. నలుగురు పిల్లలతో కలిసి

## రైలు కింద పడిన భర్త

భార్య తనతో గొడవ పడిందనే మనస్థాపంతో ఓ వ్యక్తి తన నలుగురు చిన్నారులతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హర్యానా లోని ఫరీదాబాద్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బీహార్‌కు చెందిన మనోజ్ మహతో (45)తన కుటుంబంతో హర్యానా లోని ఫరీదాబాద్‌లో నివాసం ఉంటున్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం భార్య ప్రియకు, అతడికి మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన మనోజ్ తమ నలుగురు పిల్లలు పవన్(10),కరు(9), మురళి (5). చోటు (3)లను పార్కుకు తీసుకెళ్తున్నామని చెప్పి వారిని తీసుకుని బయటకు వెళ్లాడు.

# బద్దం ఇంద్రకరణ్ రెడ్డికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి జనరల్ సెక్రెటరీగా నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి గారిని తన నివాసంలోపెద్ద మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటిక్యాల సురేందర్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్, పెంజల్ రా ఈశ్వర్ రెడ్డి, ఇటిక్యాల వెంకటేశ్వర రెడ్డి, పుట్ట బాల్ రాజ్, పిల్లి సంతోష్, నట్ట లింగం, బుడ్డ సత్తయ్య, పోచమ్మల అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



### తెలిపి శాలువాతో సత్కరం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి టిపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమకమైనందున మర్యాదపూర్వకంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ తో డిసిసి నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్, లు కలిసి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి పదవి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాము వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, బాపూరెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింలు, సాజిద్, ఆంజనేయులు,బాబు ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కాళేశ్వరానికి అన్ని అనుమతులు

### మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కూడా కమిషన్ ఆరా తీసింది. నూతన రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకుని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు కేసీఆర్ కమిషన్‌కు తెలియజేశారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ ఆరా తీయగా, ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లకు సంబంధించిన అంశమనీ కేసీఆర్ అభిప్రాయపడ్డారు. బ్యారేజీల నిర్మాణం స్థలం ఎంపిక, మార్పు సాంకేతిక పరమైన విషయమని వివరించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మెన్‌కు జీవో నెంబరు 45, ఆపరేషన్, నిర్వహణ పుస్తకాన్ని అందజేశారు.

ఇప్పటికే 114 మందిని విచారణ : కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం సంచనలమే అయింది. బీఆర్‌కే భవన్‌లో ఆయన్ను జస్టిస్ బీసీ ఘోష్ ప్రశ్నించారు. రీ ఇంజినీరింగ్, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందాలు, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, నీటి నిల్వలపై ఆయన్ను ఆరా తీశారు. ఇప్పటివరకు 114 మందిని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. ఇప్పటివరకు అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించిన ఘోష్ కమిషన్ ఇటీవలే మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మరో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును సైతం విచారించిన సంగతి తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలు రావడం తదితర కారణాల నేపథ్యంలో గత ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్‌తో ప్రభుత్వం న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి బ్యారేజీల నిర్మాణ ఇంజినీర్లు, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్, నిర్వహణ, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో), నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను విచారించడం, వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని క్రాస్ ఎగ్జామినేషన్‌ను సైతం పూర్తిచేసింది. తాజాగా కేసీఆర్‌ను పిలిచింది. బుధవారం ఎర్రవల్లి ఫామ్‌నుంచి ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కేసీఆర్, హైదరాబాద్‌లో బీఆర్‌కే భవన్ వరకు భారీ కాన్వారుతో వచ్చారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తు తనిఖీలు సైతం నిర్వహించారు. బీఆర్‌కే భవన్‌లో పనిచేసే ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, సిబ్బందిని ఐడీ కార్డులు చూసి సంబంధిత శాఖలు ఉన్న ప్రాంతాలకు పంపించారు. మిగతావారిని ఎవరినీ భవన్‌లోకి అనుమతించలేదు. కేసీఆర్ రాక నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు హడావిడి చేశాయి. కేసీఆర్ జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఒకానొక సందర్భంలో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని నగరంలోని ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావుని

## పరామర్శించిన కైలాస్ శ్రీనివాసరావు..



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం:

ఇటీవలే అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొంది కోలుకొని విశ్రాంతి తీసుకుంటున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కైలాస్ శ్రీనివాసరావు, మరియు జుక్కల్ నియోజకవర్గం ప్రచారం కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు, షకీల్ , సాజిత్ లాల, జోలక్, అద్వాన్ బుధవారం రోజున ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే ఆరోగ్యం ,క్షేమ,సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-05-2025


# అంబరాన్నంటిన స్నేహ వేసవి సెలవుల ముగింపు వేడుకలు

**జిల్లాలో స్నేహ సంఘాల పనితీరు అద్భుతమన్న యూనిసెఫ్ అధికారులు**

**బాలికలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుటకే స్నేహ సంఘాలు**

**స్నేహ సంఘాలతోనే బాలికా సాధికారత సాధ్యం**

**రాష్ట్రానికే వరంగల్ జిల్లా స్నేహ సంఘాలు ఆదర్శం**

**దక్షిణ భారతదేశ యూనిసెఫ్ చీఫ్ డా.జలాలం తపస్సే జిల్లా కలెక్టర్ సత్య శారద**

వరంగల్,జూన్11,టైమ్స్ ఆఫ్ వార్త:



కౌమారదశ బాలికల సాధికారత కోసం యూనిసెఫ్ సహకారంతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సంఘాల బాలికలకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించుటలో వరంగల్ జిల్లా రాష్ట్రానికే ఆదర్శమని ఇక్కడి స్నేహ సంఘాల పనితీరు చాలా అద్భుతమని దక్షిణ భారతదేశ యునిసెఫ్ చీఫ్ డాక్టర్ జలాలం తపస్సే ప్రశంసించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సలహాలు సూచనల మేరకు డిఆర్డిఓ కౌసల్యాదేవి నిరంతర పర్యవేక్షణలో 02 మే 2025 నుండి ఈ నెల 10 వరకు నిర్వహించిన వేసవి సెలవుల ముగింపు వేడుకలు మంగళవారం జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఈ వేసవి సెలవుల ముగింపు కార్యక్రమానికి యూనిసెఫ్ అధికారుల బృందంతో పాటు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సెర్ప్ జెండర్ డైరెక్టర్ జమున డిఆర్డిఓ కౌసల్యాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని, స్నేహ సంఘాల బాలికలతో మాట్లాడారు. స్నేహ సంఘాల పనితీరును వేసవి సెలవుల ప్రత్యేక శిక్షణ శిబిరం వల్ల కలిగిన ప్రయోజనాలు ఎలా ఉన్నాయని బాలికలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. బాలికలు మాట్లాడుతూ సమాజంలో పురుషులతో సమానత్వం కలిగి ఉండాలని, బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మొదలగు సైబర్ నేరాల బారిన పడకుండా, మానవ అక్రమ రవాణా నిర్మూలనకై బాలిక రక్షణ చట్టాలు తెలుసుకున్నామని అంతేకాకుండా ఆటపాటలతో వేసవి శిక్షణ శిబిరాన్ని చాలా ఉత్సాహభరితంగా గడిపామని బాలికలు చెప్పడం పట్ల అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట, నర్సంపేట, వర్ధన్నపేట, నెక్కొండ, రాయపర్తి, సంగెం, గీసుకొండ మొదలగు మండలాల్లో స్నేహ సంఘాల నిర్వహణకు బాగుందని, అందుకు ఏపీఎం, సీసీ, వివో ఏల అందరి సమన్వయ సహకారంతోనే స్నేహ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సిబ్బందిని అభినందించారు. వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో స్కూల్ టాపర్గా నిలిచిన బాలికలకు, ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ర్యాంకులు సాధించిన బాలికలను శాలువులతో ఘనంగా సత్కరించారు. బాలికలకు ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.




# అమ్మమాట.. అంగన్‌వాడీ బాట

వర్ధన్నపేట,జూన్11,టైమ్స్ ఆఫ్ వార్త:






అమ్మ మాట అంగన్వాడీ బాటలో చిన్నారులకు పౌష్టికాహారం అందించి, చిన్నారులపై పర్యవేక్షణ.. పారిశుద్ధ్యం అంగన్‌వాడీ కేంద్రాలలో కొనసాగాలని రాష్ట్ర ప్రభుత్వం స్వీకారం చుట్టింది. బుధవారం ఇల్లంద గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ఆరు సంవత్సరాల లోపు పిల్లల ఇండ్లలోకి వెళ్లి, అమ్మమాట అంగన్వాడీ బాట ప్రత్యేకతను పిల్లలు, తల్లులకు వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో గుడ్డు బిర్యానీ ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామారావు, సిడిపిఓ డెబోర, సూపర్వైజర్ చంద్రకళ, అంగన్వాడీ టీచర్ లు మాధవి, భారతి, భాగ్యలక్ష్మి, సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కీలక డాక్యుమెంట్లు బయటపెడతా



## మొదటి పేజీ తరువాయి

శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తానని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రుల శాఖలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా చెబితే అప్పుడు ఆలోచిస్తానన్నారు. మం త్రుల శాఖల మార్పులు, చేర్పులపై తాను ఒక్కడినే అధిష్ఠానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేనన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢి ల్లీలో విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తాను అ ధికారంలో ఉన్నంతవరకు కెసిఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని, రానివ్వనని రేవంత్ రెడ్డి అన్నారు.కెసిఆర్ కుటుంబ సభ్యులే తెలంగాణకు శత్రువులని ఆయన పేర్కొన్నారు. ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు, జనాల్లో చర్చ జరిగేందుకే కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ అంటూ హడావుడి చేశారన్నారు. కవిత చేసిందంతా 'అసెంబ్లీ రౌడీ' సినిమా తరహా డ్రామా అని ఆయన విమర్శించారు. కెసిఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పిన కవిత మళ్లీ ఆ గ్రూప్‌తో ఎలా కలిసిందని సిఎం రేవంత్ ప్రశ్నించారు. దెయ్యాలున్నాయని చెప్పి ఆ గ్రూప్‌తోనే కమిషన్ విచారణకు పోయిందని ముఖ్యమంత్రి విమర్శించారు. దెయ్యాల్లో ఆమె కూడా భాగం అయిందా? అని అన్నారు. వాళ్లందరూ ఒక్కటేనని, వాళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని, అందరూ కలిసి కొత్త చర్చకు తెరలేపారని సిఎం రేవంత్ అన్నారు. కవిత కాంగ్రెస్‌లో చేరుతుందన్న ఊహాగానాలను సిఎం రేవంత్ కొట్టిపారేశారు. కవిత కొత్త పార్టీ పెట్టుకుంటుందేమోనని, కాంగ్రెస్‌లో ఆమె ఎందుకు చేరుతుందని ఆయన ప్రశ్నించారు.

కెటిఆర్ చెప్పినట్టు కిషన్‌రెడ్డి వింటారు : తెలంగాణకు కేంద్రం నుంచి మంజూరు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఒక్కరోజు కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని ఆయన మండిపడ్డారు. రీజనల్ రింగ్‌రోడ్డు సహా అనేక ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని సిఎం రేవంత్ ఆరోపించారు. కెటిఆర్ చెప్పినట్టు కిషన్ రెడ్డి నడుచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ భూసేకరణను తానే క్లియర్ చేశానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు, కిషన్‌రెడ్డిలు ఒక్కటేనని సిఎం రేవంత్ ఆరోపించారు. మెట్రో విస్తరణ కెటిఆర్‌కు ఇష్టం లేదని, అందుకే కిషన్‌రెడ్డి అడ్డుకుంటు న్నారని సిఎం రేవంత్ ధ్వజమెత్తారు. కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఫెయిల్ అయ్యారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**మానవజాతి మనుగడ సాగించినంత వరకు నక్సలిజం ఉంటుంది:**

సమాజంలో అంతరాలు ఉన్నంతకాలం నక్సలిజం ఉంటుందని, నక్సలిజం రూపాంతరం చెందుతుందని, కానీ, పూర్తిగా అంతరించదని, అంతరించే అవకాశమే ఉండదని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మానవజాతి మనుగడ సాగించినంత వరకు నక్సలిజం కూడా మనుగడ సాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల్లో మీడియా సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి వాస్తవాలను ప్రజల ముందుంచుతానని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కీలక డాక్యుమెంట్లు బయటపెడతానని ఆయన చెప్పారు.

**మా ఇంట్లో నేను తప్పా ఎవరూ క్రియాశీలక రాజకీయాల్లో లేరు**

రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న వారికే పదవులు, బాధ్యతలు దక్కుతాయని సిఎం రేవంత్ తెలిపారు. మా ఇంట్లో తాను మినహాయించి ఎవరూ రాజకీయాల్లో క్రియాశీలంగా లేరన్నారు. నా సోద రులంతా వాళ్ల వాళ్ల బిజనెస్‌లు చేసుకుంటున్నారన్నారు. మూడు రోజుల ఢిల్లీ పర్యటనలో బిజీగా గడిపిన సిఎం రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు.

# ఇంటిదీపం ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహాకార సంఘం 25వ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రం ఎస్ ఆర్ గార్డెన్ ఫంగ్షన్ హాల్లో ఇంటి దీపం పరస్పర సహాయ సహకార సంఘం 25 వ మహాజన సభ, కోంఢ్రా రాణి అధ్యక్షతనలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిచ్పల్లి మాక్స్ అధ్యక్షురాలు బంగ్లా రాజమణి హాజరయ్యారు. ప్రత్యేక అతిథిలుగా నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు హాజరయ్యారు. వారుమాట్లాడుతూ ఇంటిదీపం పరస్పర సహాయసహారసంఘం 10 రూపాయల పొదుపుతో మొదలై 2 కోట్లకు పడిగెత్తిందని అన్నారు. ఇలాగే మాక్లూర్ ఇంటిదీపం సంఘం నిజామాబాద్ జిల్లాలో మొదటి స్థానంలో ఉండాలని అన్నారు. ముందుగా ఈ సంఘం మేనేజర్ గంగనర్సయ్య (ప్రభాకర్)2024- 2025 సంవత్సరం, సభ్యుల అవసరాల నిమిత్తం రూ 1 కోటి 77 లక్షల రుణాలు అందజేశామన్నారు. 18 లక్షల 77 వేలు మిగులు సాధించమని తెలిపారు. ఇంటిదీపం మాక్స్ లో 2000 మంది వాట సభ్యులు ఉన్నారన్నారు. అలాగే 2025 -2026 సంవత్సరంలో 1 కోటి 80 లక్షల రుణాలు అందించాలని, 200 మందినిసభ్యులను చేర్చుకోవాలని,మహాజన సంఘం తీర్మానించడం జరిగిందని సభాముకంగాతెలియజేశారు. కార్యక్రమంలో వీరితోపాటు మండల ఉపాధ్యక్షులు పుష్పబాయి, కమిటి డైరెక్టర్లు చంద్రమ్మ, శోభ, చిన్నుబాయి, శాంత, ప్రవీణ సంపూర్ణ, మాక్స్ మేనేజర్ గంగనర్సయ్య, సిబ్బంది ముత్తెన్న, రుచిత, రాజ్యలక్ష్మి, మీనా, వివిధ సంఘాల సభ్యులు,అధ్యక్షులు,మాజీ అధ్యక్షులు,పాల్గొన్నారు.

# అవినీతి అనకొండ కాళేశ్వరం ఇఇ

## మొదటి పేజీ తరువాయి

కరీంనగర్‌లో 3 ఇళ్లు, హైదరాబాద్ అమీర్‌పేటలో ఒక వాణిజ్య భవనం,హైదరాబాద్‌లో ఒక ఇల్లు, వరంగల్‌లో ఒక ఇల్లు, కరీంనగర్‌లో ఒక ఇల్లు, 16 ఎకరాల వ్యవసాయ భూమి,హైదరాబాద్‌లో అత్యంత విలువైన 19 ఇళ్ల స్థలాలు, వరంగల్, కరీంనగర్‌లో రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో నగదు డిపాజిట్‌లు గుర్తించింది. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రెండు వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఎసిబి గుర్తించిన ఆస్తులను సీజ్ చేసి, శ్రీధర్‌ను అరెస్టు చేసిన ఏసిబి అధికారులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.



**అట్టహాసంగా కుమారుడి వివాహ వేడుకలు**

ఆదాయానికి మించి ఆస్తులను కూడబెట్టిన శ్రీధర్ తన కుమారుడి వివాహం అంగరంగ వైభవంగా భారీ ఖర్చుతో జరిపించినట్లు తెలిసింది. మార్చి 2వ తేదీన ఓ ఫామ్ హౌస్‌లో శ్రీధర్ తన కుమారుడి హల్దీ, సంగీత్ ఫంక్షన్లు ఘనంగా నిర్వహించడమే కాకుండా మార్చి 6వ తేదీన థాయ్‌లాండ్‌లో కొడుకు వివాహం జరిపించారు. అలాగే మార్చి 9వ తేదీన నాగోల్‌లోని శివం కన్వెన్షన్ హాల్‌లో భారీగా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కొడుకు వివాహం కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసినట్లు ఏసిబి సోదాల్లో బయటపడింది.

# మధ్యాహ్న భోజనంలో తగిన జాగ్రత్తలు పాటించాలి..

**వంట ఏజెన్సీ సభ్యులు శుభ్రత పాటించాలి**

వర్ధన్నపేట,జూన్11,టైమ్స్ ఆఫ్ వార్త:



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్, వర్ధన్నపేట, ఇల్లంద కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ, రంగా అనిల్ కుమార్ లు అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున బుధవారం మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో వర్ధన్నపేట ఇల్లంద కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసి హెచ్ వర్కర్స్, వంట ఏజెన్సీ నిర్వాహకుల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని సూచించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం మాత్రమే భోజనం తయారు చేయాలని అన్నారు. వంట వండే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని వంట రూమ్, వంట పాత్రలు, కూరగాయలు బియ్యం శుభ్రంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. మధ్యాహ్నం భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సంవత్సరంలో ఒక్క ఏజెన్సీ మాత్రమే వంట నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు జలుబు, దగ్గు, జ్వరం వంటి అనారోగ్యంతో వంట చేయకూడదన్నారు. ప్రత్యామ్నాయంగా మరొకరిని ఏర్పాటు చేసుకొని వంట నిర్వహణ చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం కోసం ప్రత్యేకంగా ఒకరు ఇన్చార్జి బాధ్యతలు తీసుకొని ప్రతిరోజు. లాగు రిజిస్టర్, టేస్ట్ రిజిస్టర్ రికార్డు నిర్వహణ తప్పకుండా నమోదు చేయడంతో పాటు వంట పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. స్టూడెంట్ ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ కు, లాగ్ రిజిస్టర్ కు వంట హాజరు నమోదుకు సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్, వేణు, బండ రమేష్, బ్యూలా బెట్రీస్, ప్రసన్న, ఎస్ రాజయ్య, గణేష్, సర్వర్ సుల్తానా, వంట ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999